# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

మంగళవారం | 7 | మే | 2024 పేజీలు: 6


## వెలిదండలో పోలీసులు కార్టన్ సెర్చ్

### 35 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో సీజ్





గరిడేపల్లి మే 06(ప్రజా జ్యోతి): జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు కోదాడ డీఎస్పీ హుజూర్ నగర్ సిఐ,హుజూర్ నగర్ సర్కిల్ ఎస్సైలు,సిఐఎస్ఎఫ్ బలగాలు సిబ్బందితో కలిసి కార్టన్ సెర్చ్ నిర్వహించినట్లు స్థానిక ఎస్సై సైదులు తెలిపారు.సోమవారం రాత్రి సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామంలో స్థానిక ఎస్సై ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు చేపట్టారు.ప్రతి ఇంటికి స్వయంగా వెళ్లి ఇంట్లో ఎవరెవరు నివసిస్తున్నారు ఇతర ప్రాంతాలకు చెందిన వారు దొంగతనాలకు, అక్రమాలకు పాల్పడి తలదాచుకునేందుకు ఏమైనా వచ్చారని ఆరా తీశారు.కార్టన్ సెర్చ్ లో భాగంగా సరైన పత్రాలు,నెంబర్ ప్లేట్లు లేకుండా ఉన్న 35 ద్విచక్ర వాహనాలను,ఒక ఆటోను సీజ్ చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

# కాంగ్రెస్, బిఆర్ఎస్.. ఒక గూటి పక్షులే

**కాంగ్రెస్ బిఆర్ఎస్ ను కాపాడే ప్రయత్నం చేస్తుంది.**

**రాజ్యాంగం పట్ల కాంగ్రెస్ మొసలి కన్నీరు కారుస్తోంది.**

**చౌటుప్పల్ విజయ సంకల్ప సభలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాష్ నడ్డ**




చౌటుప్పల్ మే 6 ( ప్రజా జ్యోతి ) కాంగ్రెస్–బీఆర్ఎస్ ఒక గూటి పక్షులే అని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాష్ నడ్డ అన్నారు. సోమవారం చౌటుప్పల్ మున్సిపలిటి పరిధి తంగడపల్లి ముస్కు మధుసూదన్ రెడ్డి స్టేడియంలో భువనగిరి బిజెపి ఎంపీ అభ్యర్థి బూర నరసయ్య గౌడ్ గెలుపును కాంక్షిస్తూ ఏర్పాటు చేసిన విజయ సంకల్ప సభలో జగత్ ప్రకాష్ నడ్డ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి పోర్టల్ ద్వారా పేద ప్రజల భూములను కేసీఆర్ గుంజుకున్నారని ఆరోపించారు. మొన్నటి వరకు తెలంగాణను బీఆర్ఎస్ దోచుకుంటే ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటుందన్నారు. 100 రోజుల్లో రైతుల రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని వరికి రూ.500 బోనస్ ఇస్తామని దగా చేసిందని ధ్వజమెత్తారు. మాకు రాజ్యాంగమే రామాయణం, కురాన్, బైబిల్ అని పేర్కొన్నారు. బిజెపి మూడోసారి అధికారంలోకి ..మిగతా 2లో



**పట్టబద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల**

## ఓట్ల లెక్కింపు కేంద్రం పరిశీలన

పట్టభద్రులు ఎమ్మెల్సీ ఉప ఎన్నిక లెక్కింపుకు అన్ని ఏర్పాట్లు అధికారులు సిద్ధం చేయాలి

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన

నల్లగొండ మే 06(ప్రజాజ్యోతి): వరంగల్- ఖమ్మం- నల్గొండ పట్టబద్రుల శాసనమండలి ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపుకు అనిశెట్టి దుప్పలపల్లి లోని గోదాంలో ఏర్పాట్లు కై జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన గోదామును పరిశీలించారు. ఓట్ల లెక్కింపు కు 4 హాల్స్ తయారుచేయాలని, ప్రతిహాలులో 25 టేబుల్స్ వచ్చే విధంగా చూడాలని ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ అనిశెట్టి దుప్పలపల్లి వద్ద ఉన్న గోదాములో ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని పరిశీలించారు. ఓట్ల లెక్కింపు కేంద్రంలో స్ట్రాంగ్ రూము ఏర్పాటు, అదేవిధంగా రూఫ్ సరిగా వచ్చేలా ప్రణాళిక రూపొందించాలని ,ఓట్ల లెక్కింపుకు, బ్యాలెట్ బాక్స్ భద్రతకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భూమయ్య ,సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ డి శ్రీనివాస్, కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిక



2

## తడిసిన ధాన్యం కూడా కొనుగోలు చేస్తాం

రైతులు అధైర్య పడొద్దు

కొనుగోళ్లు వేగవంతం చేయండి

జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు

2





# బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిక

హాలియా,మే6(ప్రజా జ్యోతి) : బీఆర్ఎస్ పార్టీని జనం నమ్మే పరిస్థితిలో లేరని మాజీ సి ఎల్ పి నేత కుందూరు జానారెడ్డి ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. సోమవారం హాలియా మున్సిపాలిటీకి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు ఆపార్టీకి రాజీనామా చేసి మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన నియోజకవర్గ మైనార్టీ నాయకులు మహమ్మద్ బాబుద్దీన్ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ నాయకులు గుర్రం శ్రీనివాస్ మండల రజక సంఘం అధ్యక్షుడు నరం దాస్ అంజయ్య మాల మహానాడు నాయకులు గంధ మల్ల జానయ్య లు కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి లు కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసే వారికి సరైన అవకాశం లభిస్తుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ చైర్మన్ యడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి, మలిగిరెడ్డి లింగారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, పిల్లి ఆంజనేయులు, కుకడాల ఆంజనేయులు,జూపల్లి శ్రీనివాస్,పట్టణ పార్టీ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్,బొల్లెపల్లి శేఖర్ రాజ్,మహమ్మద్ నసీరుద్దీన్, నామిని సుధాకర్,గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బిఆర్ఎస్.. ఒక గూటి పక్షులే

మొదటి పేజీ తరువాయి...

వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తున్నారంటూ కాంగ్రెస్, ఇతర పార్టీలు ఫేక్ వీడియోల ద్వారా ప్రజలను కందరగోళానికి గురి చేస్తున్నాయన్నారు. కాంగ్రెస్ రాజ్యాంగం పట్ల మొసలి కన్నీరు కారుస్తుందని పేర్కొన్నారు. గడిచిన పదేళ్లలో తెలంగాణకు ఎన్నో అభివృద్ధి పనులు చేశామన్నారు. బుర్ర నర్సయ్య గౌడ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేశంను గెలిపించాలని...ఇంటింటి ప్రచారం



యాదాద్రి(వలిగొండ) మే06 (ప్రజాజ్యోతి న్యూస్):కెసిఆర్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేశంను గెలిపిస్తాయని ఇన్చార్జి బిఆర్ఎస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు మద్దెల మంజుల అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని చిత్తాపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఏనుగు మల్లారెడ్డి ఆధ్వర్యంలో శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఇంటింటికి తిరుగుతూ కెసిఆర్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తు భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశం కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏనుగు అంజిరెడ్డి, ఏనుగు రాంరెడ్డి, భీమగాని మత్స్యగిరి సువర్ణ, చంద్రయ్య, చీరిక జనార్దన్ రెడ్డి, నల్లబోలు మొగులయ్య, మారోజు యాదగిరి, గుంటోజు నర్సింహా చారి, పోలేపాక సత్యనారాయణ, వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యం కూడా కొనుగోలు చేస్తాం

రైతులు అధైర్య పడొద్దు.
కొనుగోళ్లు వేగవంతం చేయండి.
జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు.



సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 06 (ప్రజాజ్యోతి):ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ఆత్మకూరు (ఎస్)మండలంలో గల పి.ఏ.సి.ఎస్.ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి ధాన్యాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం చివరి గింజను కొనుగోలు చేస్తామని తడిసిన ధాన్యం వలన రైతులు అధైర్య పడవద్దని అన్నారు.అన్ని కొనుగోలు కేంద్రాల్లో అకాల వర్షాల వలన ధాన్యం తడవకుండా ముందస్తుగా తార్పాలిన్లు అందుబాటులో ఉంచామని కురుస్తున్న వర్షాలవలన ఎక్కడ కూడా రైతులు తెచ్చిన ధాన్యం తడవకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే ట్యాగింగ్ మిల్లులకు పంపాలని,మిల్లర్లు వెంటనే వాహనాల్లో ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల ద్వారా 31,335 మంది రైతుల నుండి 1,84,485.000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని అలాగే రైతులకు ఇప్పటివరకు రూ. 225 కోట్లు చెల్లించామని అన్నారు.అన్ని కేంద్రాల్లో మండల స్థాయి అధికారులు అలాగే ప్రత్యేక అధికారులు పరిశీలన చేయాలని ఎక్కడ కూడా రైతు లు ఇబ్బందులు పడకుండా చూడాలని సూచించారు. కేంద్రాల్లో పాత గోనె సంచుల బదులు కొత్త గోనె సంచులు వాడాలని అలాగే పాత సంచులు ఉంటే తిరిగి పంపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వినోద్ కుమార్,పి.ఏ.సి.ఎస్. సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ ఎంపిగా కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

నల్లమోతు సిద్ధార్థ



మిర్యాలగూడ, మే 06, ( ప్రజా జ్యోతి ) : బిఆర్ఎస్ నల్గొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ యువ నేత నల్లమోతు సిద్ధార్థ కోరారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని సీతారాంపురం, వార్డు-44,48, ఎన్ఎస్పీ క్యాంప్ వార్డు-41ల వార్డ్ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో నియోజకవర్గ కోఆర్డినేటర్లు అన్నభీమోజు నాగార్జున చారి, యడవెల్లి శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ మాట్లాడుతూ ఆయా వార్డు అధ్యక్షులకు నేటి నుంచి ఇంటింటికీ ప్రచారం నిర్వహించాలన్నారు. గతంలో బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి గురించి, ప్రస్తుతం కాంగ్రెస్ బూటకపు హామీల గురించి గడపగడపకు ప్రచారం నిర్వహించాలన్నారు. ఓటర్లకు ఈవీఎం ల గురించి అవగాహన కల్పించాలన్నారు. నల్లగొండ అభివృద్ధి కొరకు ఈనెల 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయించి, కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించాలన్నారు. ఈ సమావేశంలో వార్డు అధ్యక్షులు జంజీరాల నాగరాజు, బంటు దుర్గయ్య, నేరెళ్ళ శివ, అరుణ్, రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# అన్నా రఘువీర్‌కు ఓటేయ్యండి

హాలియా,మే6(ప్రజా జ్యోతి) : నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు కోసం హాలియా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో విస్తృత ప్రచారం చేపట్టారు.గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ గుర్తు చేతి గుర్తు ఓటు వేయాలని అభ్యర్థించారు.దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రవేశపెట్టే కాంగ్రెస్ పార్టీ ఐదు గ్యారంటీ కార్డులను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు,అలాగే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఫ్రీ బస్ సౌకర్యం,రూ 10 లక్షల వరకు ఉచితంగా ఆరోగ్యశ్రీ పథకం, ఇందిరమ్మ ఇళ్ళు, ఆగస్టు 15 లోపు రైతులకు 2 లక్షల రుణమాఫీ చేసి తీరుతుందని ప్రచారంలో తెలియజేశారు.మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ప్రచారంలో ఆయన వెంట పట్టణ పార్టీ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లి చంద్రకళ ఆంజనేయులు,ఓ బి సి సెల్ టౌన్ అధ్యక్షుడు కుకడాల ఆంజనేయులు,నామిని సుధాకర్, చిందే లక్ష్మణ్, గోపిశెట్టి సైదులు, మహమ్మద్ బాబుద్దిన్,షకీల్ బాబా, గోపిశెట్టి వెంకన్న,ఎడ్ల సోమయ్య, నాగిరెడ్డి,రఫీ,వసంత కుమార్, నాగేష్,సురభి నరేందర్,శ్రీను,అనిల్, రాము,సునీల్, కోటేష్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.







# ఈదురు గాలులతో కూడిన వడగళ్ల వాన నేలబాలిన బొప్పాయి పంట

చింతలపాలెం మే 6 (ప్రజా జ్యోతి) :- చింతలపాలెం మండలంలో సోమవారం సాయంత్రం ఉరుములు, మెరుపులు ఈదురు గాలులతో కూడిన వడగళ్ళ వాన బీభత్సం సృష్టించింది. ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వాన సుమారు గంట పాటు కురిసింది. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో విద్యుత్తు సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో పిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందిపడ్డారు. మండలంలోని పలు గ్రామాల్లో చేతికొచ్చిన తోటలు నేలపాలయ్యాయి. వడగళ్ల వాన బీభత్సంతో రేబల్లె గ్రామానికి చెందిన బత్తుల వెంకటేశ్వర రెడ్డి, బత్తుల కోటిరెడ్డి లకు చెందిన 4 ఎకరాల బొప్పాయి పంట నేల పాలయ్యింది. బొప్పాయి చెట్లు మొత్తం పూర్తిగా నేల వాలాయి, పంట చేతికొచ్చిన సమయంలో అకాల వర్షానికి భారీ నష్టమే చవి చూశామని రైతులు వాపోతున్నారు. అధికారులు స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తమకు న్యాయం చేయాలని, ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## ఘనంగా మత్స్యగిరి గుట్ట మాజీ చైర్మన్ జన్మదిన వేడుకలు



యాదాద్రి (వలిగొండ)మే 06(ప్రజాజ్యోతి న్యూస్): మత్స్యగిరి గుట్ట మాజీ చైర్మన్ మద్దసాని కిరణ్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో డైమండ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముద్దసాని కిరణ్ రెడ్డికి డైమండ్ యూత్ అసోసియేషన్ సభ్యులు గజమాల, శాలువాలతో ఘనంగా సత్కరించి కేక్ కట్ యువకులు చేయించారు. అనంతరం కిరణ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైమండ్ యూత్ అసోసియేషన్ సభ్యులు, గ్రామస్తులు,మహిళా తదితరులు పాల్గొన్నారు.

# 1995-1996 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**28ఏళ్లకు బాల్యమిత్రులు కలుసుకున్న వేళ బాల్యమిత్రులతో కలిసి నాటి మధుర అనుభవాలు నెమరువేసుకుంటూ ..**



నిడమనూరు,మే 06( ప్రజాజ్యోతి): 28ఏండ్ల తరువాత బాల్యమిత్రులు మళ్లీ అదే పాఠశాలలో ఒకే చోట కలుసుకోవడం చెప్పుకోలేని మధుర అనుభవం. ఆదివారం స్థానిక నిడమానూరు మండలకేంద్రంలోని విద్యాభారతి ఉన్నత పాఠశాలలో 1995-1996 విద్యా సంవత్సరంలో పదోతరగతి చదివిన 26మంది విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గురువులతో పాటు విద్యార్థులు అప్పటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆత్మీయంగా పలుకరించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అలుగుబెల్లి వెంకట్ రెడ్డి, కరస్పాండెంట్ చెన్ను వెంకట్ రెడ్డి,సోమిరెడ్డి,నాతి శ్రీనివాస్ లు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానంలో గౌరవాన్ని పొందినప్పుడే ఉపాధ్యాయులకు పూర్తి గుర్తింపు లభిస్తుందన్నారు .విద్యార్థుల ఉన్నతిని తెలుపుతుంటే చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. గురువులు చూపించిన సన్మార్గంలో నడిచి ప్రస్తుతం ప్రతి విద్యార్థిని, విద్యార్థులు వివిధ వృత్తుల్లో, ప్రభుత్వ ఉద్యోగాల్లో కొనసాగుతూ ఆనంద జీవితాన్ని గడుపుతున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల ప్రేమకు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. అనంతరం గురువులను సన్మానించారు. ఈకార్యక్రమంలో అప్పటి ప్రధానోపాధ్యాయులు అలుగుబెల్లి వెంకట్ రెడ్డి, కరస్పాండెంట్ చెన్ను వెంకట్ రెడ్డి,సోమిరెడ్డి,నాతి శ్రీనివాస్ లు , ఏ.శ్రీనివాస్ , భాస్కరా చారి,సూరయ్యలతో పాటు పూర్వ విద్యార్థులు దేవి రెడ్డి నాగిరెడ్డి, సునీల్ రెడ్డి, కాట్నం సైదయ్య,వి.నర్సింహ్మ,కట్టెబోయినగోవర్ధన్ , ఇరుగులు సురేష్ రెడ్డి,మేరెడ్డి వెంకట్ రెడ్డి,బాస్కారి సైదులు, కొండా సైదులు,ఎంపి నర్సయ్య, షేక్ మస్తాన్ , జి.నాగరాజు, బండారు ప్రసాద్,చిట్టెపు లచ్చిరెడ్డి ,దేవిరెడ్డి శోభారాణి,కాట్నం లక్ష్మీ ,కే.శ్రీలత, తదితరులు,పాల్గొన్నారు.

## కొనసాగుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ నామినేషన్ ప్రక్రియ





నల్లగొండ మే 06(ప్రజాజ్యోతి): వరంగల్- ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నిక నామినేషన్లలో భాగంగా 5 వ రోజైన సోమవారం 13 మంది అభ్యర్థులు (16) సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. ములుగు రెవెన్యూ అదనపు కలెక్టర్, వరంగల్- ఖమ్మం- నల్గొండ శాసనమండలి పట్టపద్రుల నియోజకవర్గం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి సిహెచ్ మహేందర్ జి కి నామినేషన్లను సమర్పించారు. సోమవారం నామినేషన్లు సమర్పించిన వారిలో తెలుగుదేశం పార్టీ నుండి ముంద్ర మల్లికార్జునరావు 2 సెట్ల నామినేషన్లను, ధర్మ సమాజ్ పార్టీ నుండి బరిగల దుర్గాప్రసాద్ మహారాజ్ 1 సెట్ నామినేషన్, బిఆర్ఎస్ నుండి ఆనుగుల రాకేష్ 1 సెట్, నేషనల్ నవక్రాంతి పార్టీ అభ్యర్థిగా కర్ని రవి 1 సెట్ నామినేషన్ దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థులుగా పులిపాక సుజాత 2 సెట్ల నామినేషన్లు, చీదల్ల వెంకట సాంబశివరావు 1 సెట్, చీదల్ల ఉమామహేశ్వరి 1 సెట్, తాడిశెట్టి క్రాంతి కుమార్ 2 సెట్లు, అయితగోని రాఘవేంద్ర 1 సెట్, భక్కా జడ్సన్ 1 సెట్,బుగ్గ శ్రీకాంత్ 1 సెట్, పాలకూరి అశోక్ కుమార్ 1 సెట్, దేశ గాని సాంబశివరావు 1 సెట్ నామినేషన్లను దాఖలు చేశారు.

## కోదాడలో బిజెపి ఇంటింటి ప్రచారం



కోదాడ టౌన్ మే 6 (ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని ఎస్సీ కాలనీ ,ముస్లిం బజార్, బొడ్రాయి బజార్, కూరగాయల మార్కెట్ బజార్లలో ఓరుగంటి కిట్టు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఓరుగంటి కిట్టు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో 17 ఎంపీ సీట్లు, కేంద్రంలో 400 సీట్లు సాధించి హ్యాట్రిక్ ప్రధానమంత్రిగా నిలుస్తారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలను ఇంటింటికీ ప్రచారం చేస్తూ, నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాల గురించి వివరించి ప్రజలకు తెలియజేస్తూ బిజెపి పార్టీకి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. రాబోయే ఐదేళ్లలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రి ఆధ్వర్యంలో కేంద్రం ,రాష్ట్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావడానికి అబద్ధపు పథకాలను ప్రవేశపెట్టి ఇంతవరకు నెరవేర్చలేదని అన్నారు. రైతులకు రుణమాఫీ చేస్తామని చేయలేదు. మహిళలకు 2500 ఇస్తామని ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన ఏ హామీ సక్రమంగా లేదని, హామీలు అమలు పరచకుండా కల్లబొల్లి మాటలు చెబుతుందని అన్నారు. దేశంలో బిజెపి పార్టీ ద్వారానే అభివృద్ధి జరుగుతుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో జెల్లా జనార్దన్ రావు, ఏలేశ్వరావు, విశ్వనాథం, ముస్లిం మైనారిటీ అధ్యక్షులు ఖాజాబీ, పి సతీష్ ,వంశి, జయమ్మ, రవి తదితరులు పాల్గొన్నారు.



## పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం వినియోగించేలుకునే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన**

నల్లగొండ మే 06(ప్రజాజ్యోతి): ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలలో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం వినియోగించుకునెందుకు వచ్చిన ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన ఆదేశించారు. సోమవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని కోమటి రెడ్డి ప్రతీక్ రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే ప్రక్రియను తనిఖీ చేశారు. పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేందుకు వచ్చిన ఉద్యోగులకు అసౌకర్యం కలగకుండా హెల్ప్ డెస్క్ ఏర్పాటు, అవసరమైన టెంటు, కుర్చీలు, అలాగే తాగునీరు ఏర్పాటు చేయాలని , హెల్ప్ డెస్క్ లో సిస్టం లేదా లాప్టాప్ ఆధారంగా ఎపిక్ ను పరిశీలించి ఓటు వేసే గది ఇతర వివరాలను స్పష్టంగా తెలియజేపాలని ఆదేశించారు. ఓటు వేసేందుకు వచ్చిన ప్రతి ఉద్యోగికి తప్పనిసరిగా ఓటు వేసేలా అవకాశం కల్పించాలని ఆమె తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ జిల్లా నోడల్ అధికారి శ్రీదేవి తదితరులు ఉన్నారు.









## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సూర్యాపేట రూరల్ మే 6 (ప్రజాజ్యోతి): 1986.1987 సూర్యాపేట జిల్లా అన్నారం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చిన్ననాటి స్నేహితులు అందరూ కలుసుకొని గెట్ టుగెదర్ కార్యక్రమన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు బింగి రాంమూర్తి. సభ్యులు వెంకన్న వీరమల్లు,సూరి,ఉప్పలమ్మ, ఉమా శ్రీదేవి, లతో పాటు అంత చిన్ననాటి మిత్రులు కలిసి చాలా ఆనందంగా గడిపారు చిన్ననాటి విషయాలు చేర్చించుకొని తమ బాల్యన్ని నిమారా వేసుకున్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు అందరు కలిసి ఒక్కరికి ఒక్కరు ఎప్పుడు అన్ని రకాల సహాయాసహకారాలు అందించుకోవాలి అని తీర్మాన్నిచుకొన్నారు ఈ కార్యక్రమం లో అన్ని తనై చూసుకున్న బింగి రాంమూర్తి గౌడ్ ని సన్మానించారు మిత్రులు అందరు తలో కొంచెం డబ్బులు జమ చేసి ఆపద లో ఉన్నా మిత్రులకు సహాయం కోసం ఉంచారు ఇలాంటి విద్యార్థులు అన్ని గ్రామంలో ఉండాలి అని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు

## మానవత్వం చాటుకున్న గఫూర్ మేస్త్రి

**రోడ్డు ప్రమాద బాధిత కుటుంబానికి 25 వేలు ఆర్థిక సహాయం అందజేత**



కోదాడ టౌన్ మే 6 ( ప్రజా జ్యోతి): కోదాడ జాతీయ రహదారిపై ఇటీవల కాలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కోదాడ మండలం చిమిర్యాల గ్రామానికి చెందిన జిల్లా శ్రీకాంత్ కుటుంబాన్ని గఫూర్ మేస్త్రి, వల్లపు దాసు సురేష్ యూత్ ఆధ్వర్యంలో సోమవారం పరామర్శించారు. ఆ కుటుంబానికి 25,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేసి ఆ కుటుంబానికి బాసటగా నిలిచారు. భవిష్యత్తులో ఆ కుటుంబానికి అండగా నిలబడతానని వాగ్దానం చేశారు. చిమిర్యాల కాలనీ కి చెందిన నిరుపేదలకి భవిష్యత్ లో కూడా సహాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. కాగా గఫూర్ కరోనా సమయంలో కూడా చిమిర్యాల గ్రామానికి వంద క్వింటాల బియ్యం, నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జానకి,నెల్లూరు నాగేశ్వరరావు, రావూరి రాజేంద్ర ,రాయల ఉపేంద్ర, అశ్రఫ్, వంకాయలపాటి మోహన్రావు, నల్లపాటి మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 1న శాంతి నగర్ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో వార్షికోత్సవ వేడుకలు



మిర్యాలగూడ, మే 06, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలోని శాంతినగర్ లో కొలువైయున్న సీతారామాంజనేయ స్వామి దేవాలయం ఆరో వార్షికోత్సవ వేడుకలు జూన్ 1వ తారీఖున నిర్వహించనున్నట్లు హనుమాన్ ఉత్సవ కమిటీ తెలిపింది.సోమవారం ఆలయం వద్ద ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ప్రతి ఏటా ఆనవాయితీగా నిర్వహించే ఈ ఉత్సవాలలో ఆలయ అర్చకులు కొండపాక వెంకటాచార్యులు ఆధ్వర్యంలో హోమాలు,పూజలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. అదే రోజు హనుమాన్ విగ్రహం శోభా యాత్ర నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ రవీందర్ గౌడ్,విష్ణువర్ధన్, హరి, రాము, శివ, రమేష్, జనార్ధన్, అరవింద్,శ్రీకాంత్,మణి తదితరులు పాల్గొన్నారు.



## ఓట్ల కోసం బిజెపి ముస్లింలపై విష ప్రచారం మానుకోవాలి

**ఆవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అంజద్**

మిర్యాలగూడ, మే 06, ( ప్రజా జ్యోతి ): మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు బిజెపి ముస్లింలపై విషప్రచారం చేయడం మానుకొని, దేశానికి చేసిన మంచిపనులు ఏవైనా ఉంటే వాటిని చెప్పి ప్రజలను ఓట్లు అడగాలని ఆవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అంజద్ అన్నారు.మిర్యాలగూడలో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం పదేళ్ల పాలనలో చెప్పుకోవడానికి ప్రజలకు చేసిన ఒక్క మంచి పని కూడా లేకపోవడం వల్లనే మత విద్వేషాలు రెచ్చగొట్టి మళ్ళీ అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తోందని విమర్శించారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రసంగాలు చేసే వారి పైన ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ముస్లిం మైనారిటీలు పేదరికం, నిరుద్యోగం, నిరక్షరాస్యత, వెనుకబాటుతనం వంటి సమస్యలతో సతమతమవుతున్నారని, ఈ విషయం అనేక ప్రభుత్వ నివేదికలు చెబుతున్నాయని, ఇవేవీ పట్టించుకోకుండా, వాస్తవాలను మరుగుపరిచి బిజెపి మైనారిటీలపై అబద్ధాలతో, అసత్యాలతో విషప్రచారం చేస్తున్నదని బిజెపి వైఖరిని దుయ్యబట్టారు. పైగా ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని ప్రకటించడం సరైంది కాదన్నారు. బిజెపి అధికార దాహంతో ప్రజల మధ్య చిచ్చు పెడుతూ లౌకిక వాదాన్ని, మత సామరస్యాన్ని దెబ్బ తీస్తున్నదని అన్నారు. లౌకిక, ప్రజాస్వామ్య విలువలను రక్షించుకోవడానికి బిజెపిని గద్దె దించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు యండి.ఆయుబ్,ఆవాజ్ జిల్లా నాయకులు ఆఫన్ అలీ,వాదూద్, ఖాజ మొయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు ముజీబ్ ఆధ్వర్యంలో ముమ్మర ప్రచారం



భువనగిరి,మే 6 (ప్రజాజ్యోతి): భువనగిరి పట్టణం లోని 31వార్డులో,బి ఆర్ ఎస్ నాయకులు ఎండీ ముజీబ్ ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపుకోసం ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి ఆర్ ఎస్ గత 10ఏండ్ల పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని గుర్తు చేసారు.కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిన తరువాత చీటికీ మాటికీ కరెంట్ కోతలు విదిస్తుందని అన్నారు.రైతులకు రుణమాఫీ చేయలేదని వారికి బోనస్ 500రూపాయలు ప్రకటించలేదని.కౌలు రైతులకు 15.0000రైతు భరోసా,రైతు కూలీలకు 12.000 సహాయం విద్యార్థులకు 5లక్షలు నిరుద్యోగులకు నెలకు 4.000 ఇయ్యకుండా అదే విధంగా మహిళకు 2.500ఇయ్యకుండ కాంగ్రెస్ పార్టీ జూట మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తుందని ఓటర్లకు వివరించారు భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ప్రచార కార్యక్ర మం లో మైనారిటీ నాయకులు ఇస్మాయిల్,మసూద్ అర్షద్ అయాజ్,మొయిన్,జకీ తదితరులు పాల్గొన్నారు



## మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు వార్డులో గడప,గడపకు ప్రచారం



కోదాడ టౌన్ మే 6( ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా:నల్గొండ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు. రఘువీర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కోదాడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం గడప,గడపకు ప్రచారాన్ని ప్రారంభించారు. శ్రీరంగాపురంలోని మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల. కోటేశ్వరరావు 5వ వార్డులో హోప్రచారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల.లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సామినేని. ప్రమీల లు హాజరై మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు.చేతి గుర్తుకు ఓటు వేసి ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి మహబూబ్ జానీ, పట్టణ అధ్యక్షులు వంగవీటి. రామారావు, మాజీ ఎంపీటీసీ అంబడికర్ర.శ్రీనివాసరావు, చంద. నిర్మల, చిత్తలూరి. శివయ్య, మల్లు. వెంకట్ రెడ్డి, శిరం శెట్టి. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చేరాల ప్రకాష్



భూదాన్ పోచంపల్లి, మే 06 (ప్రజాజ్యోతి): పట్టణ కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ చేరాల ప్రకాష్ ను హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్స్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఆ సంఘం జాతీయ అధ్యక్షురాలు జ్ఞాన సుందరి సోమవారం నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా చేరాల ప్రకాష్ మాట్లాడుతూ మానవ హక్కుల విలువలను కాపాడేందుకు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు. తన పట్ల నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన జాతీయ అధ్యక్షురాలు ఉన్న డాక్టర్ జ్ఞానసుందరికి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సీతయ్య లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రఘువీర్‌రెడ్డిని గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలి

**పార్లమెంట్ ఇన్చార్జి పిట్టల బాలరాజు**



మిర్యాలగూడ, మే 06, ( ప్రజా జ్యోతి ): లోక్ సభ సార్వత్రిక ఎన్నికల లో నల్గొండ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు కొరకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి, నల్గొండ పార్లమెంట ఇంచార్జ్ పిట్టల బాలరాజు అన్నారు. మిర్యాలగూడం లోని కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో సోమవారం కాంగ్రెస్ సేవాదళ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

స్వాతంత్రం వచ్చిన నాటి నుండి కూడా కుల,మతాలకు అతీతంగా అణగారిన ప్రజల అభ్యున్నతికి కృషి చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్నారు.

రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతం,నీళ్లు, నిధులు, నియమకాలు అనే సెంటిమెంట్ తో అధికారంలోకి వచ్చిన బి ఆర్ఎస్ పార్టీ తన స్వార్థ రాజకీయాలకు తెలంగాణ ప్రాంతానికి చెందాల్సిన నీళ్లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అప్పజెప్పి, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందన్నారు.

అదేవిధంగా దేశంలో మతం పేరు చెప్పి అధికారం లోకి వొచ్చిన బిజెపి పార్టీ ఆర్థిక నేరాలకు అండగా ఉంటూ ఒక్కరిద్దరిని ప్రపంచ కుబేరులుగా చేసి దేశం లో వున్నా యువతను, రైతులను, అణగారిన పేదలను గాలికి వొదిలేసిందన్నారు.వివిధ రాష్ట్రాలలో ప్రజాస్వామ్యం గా ఏర్పడిన ప్రభుత్వాలను కూల్చి బిజెపి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు మేకల సాగర్ రెడ్డి , పార్లమెంట్ కో -ఇంచార్జి కేతిరెడ్డి శకుంతల రెడ్డి , మిర్యాలగూడ మహిళా ఇంచార్జి ఉబ్బపెల్లి ప్రమీల, యాదాద్రి జిల్లా జెనరల్ సెక్రటరీ కొప్పుల బాలరాజు, మండల ప్రసిడెంట్ ఆకుల పరమేశ్వరీ, మిర్యాలగూడ టౌన్ కాంగ్రెస్ పార్టీ ప్రసిడెంట్ నూకల వేణుగోపాల్ రెడ్డి ,డీసీసీ జెనరల్ సెక్రటరీ బాలు, మహ్మద్ ఇమ్రాన్, అశోక్ నాయక్, వెంకటేష్, సాగర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కొండమల్లేపల్లి లో రఘువీర్ రెడ్డి బైక్ ర్యాలీ కార్నర్ మీటింగ్ విజయవంతం







## ఎండను సైతం లెక్కచేయకుండా కాంగ్రెస్ ఎన్నికల రోడ్ షోలో పాల్గొన్న కార్యకర్తలకు కృతజ్ఞతలు దేవరకొండ శాసన సభ్యులు నేనవత్ బాలు నాయక్

కొండ మల్లేపల్లి, మే 06, ప్రజా జ్యోతి: పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం కొండ మల్లేపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ మంత్రి కుందూరు జానా రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ పాల్గొన్నారు. ముందుగా పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డికి మండల కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. తదుపరి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సభలో దేవరకొండ ఎమ్మెల్యే నేనవత్ బాలు నాయక్ మాట్లాడుతూ ఎస్ఎల్బీసీ సొరంగం పనులను మూడేళ్లలో పూర్తిచేస్తామని, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ఓటువేస్తే మూసీలో వేసినట్లేనని అన్నారు. ఆగస్టు15వ తేదీలోపు రుణమాఫీ చేస్తాం అని, కేంద్రంలో మరోసారి బీజేపీ అధికారంలోని వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుంది అని అన్నారు, మరో సారి నల్గొండ పార్లమెంట్ లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురుతుంది అని అన్నారు. దేవరకొండ నియోజకవర్గం నుంచి లక్ష మెజారిటీ ఇచ్చేలా ప్రతి కార్యకర్త పని చేయాలని, కొండమల్లేపల్లి మండలం నుంచి అత్యధిక మెజార్టీ ఇవ్వాలని వారు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే బిజెపికి వేసినట్లే అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండ మల్లేపల్లి ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, జడ్పిటిసి సలహాదారు పసునూరి యుగేందర్ రెడ్డి, మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు, మాజీ ఉప సర్పంచ్ లు, యువజన కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన కమిషనింగ్ ప్రక్రియ.. స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచిన ఈవీఎం, వి వి పాట్స్




మిర్యాలగూడ, మే 06, ( ప్రజా జ్యోతి ): పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా రెండు రోజులుగా చేపట్టిన ఈవీఎం, వివి పాట్స్ కమిషనింగ్ ప్రక్రియ పూర్తికావడంతో సోమవారం తిరిగి స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచారు. మిర్యాలగూడ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని మిర్యాలగూడ పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన డిఆర్సి కేంద్రంలో రెండు రోజులపాటు ఈవీఎం, వివి పాట్స్ పనితీరు, ఏమైనా సమస్యలు తలెత్తుతున్నాయా అనే అంశంపై కమిషన్నింగ్ ప్రక్రియ చేపట్టారు. అది ముగియటంతో సోమవారం వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఏ ఆర్ ఓ జి శ్రీనివాసరావు,అధికారుల సమక్షంలో తిరిగి వాటిని స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచి సీల్ వేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు హరిబాబు,శ్రీనివాస్ శర్మ, జవహర్ లాల్, సురేష్, డి ఐ బాలాజీ, ఆర్ ఐ లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



## చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలి

చౌటుప్పల్ మే 6 ( ప్రజా జ్యోతి ) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కొయ్యలగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు ఎర్రగుంట వెంకటేష్ అన్నారు. సోమవారం చెయ్యి గుర్తుపై ఓటు వేసి చామల కిరణ్ కుమార్ రెడ్డి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొయ్యలగూడెం లో గడప గడపకు ప్రచారం చేపట్టారు.ప్రచారం లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఎర్రగుంట వెంకటేష్, బూత్ కన్వీనర్ మాచర్ల సంతోష్ కుమార్,జెల్లా వెంకటేష్,పోట్ట బత్తిని పురుషోత్తం, పోట్ట బత్తిని వాసుదేవ్, సుర్కంటి మోహన్ రెడ్డి,ఎర్రగుంట నరసింహ,గుర్రం సత్తిరెడ్డి, ఎర్రగుంట సర్వయ్య, ఊదరి వెంకటయ్య, పిసికే మార్కండేయ,కొలను మధు తదితరులు పాల్గొన్నారు.

## కొండపాక గూడెంగ్రామం నందు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరిక

నార్కట్ పల్లి మే 6( ప్రజా జ్యోతి) నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలం కొండపాకనిగూడెం గ్రామ సర్పంచ్ దాసరి నరసింహ యాదవ్, మా రామచంద్ర రెడ్డి, వల్కి భరతయ్య, బి ఆర్ ఎస్ పార్టీ నుండి దాసరి గోపాల్ యాదవ్, జేరిపోతుల చిన్న సత్తయ్య గౌడ్ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కొండపాక గూడెం గ్రామ సర్పంచ్ కొమ్మనబోయిన మల్లేష్ యాదవ్, మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య , పాశం శ్రీనివాస్ రెడ్డి, తిరుగుడు మాలింగం. దూదిమెట్ల స్రవంతి, సట్టు సత్తయ్య, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.,



## బిఆర్యస్ ఇంటింటి ప్రచారంలో మండల నాయకులు

పాలక వీడు, మే 6(ప్రజా జ్యోతి ): పాలకవీడు మండలం రావిపహాడ్ గ్రామంలో బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు కోసం ఇంటిటి ప్రచారం లో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు క్రిష్టిపాటి అంజిరెడ్డి ఈ సందర్భంగా మాట్లడుతూ,తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ అత్యధిక ఎంపీ సీట్లు గెలవడం ఖాయం,హుజూర్నగర్ నియోజకవర్గం పాలకవీడు మండలంలో కూడా బిఆర్ఎస్ పార్టీ కంచర్ల కృష్ణారెడ్డి కె మెజార్టీ వస్తుంది,హుజూర్ నగర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారు ఓటర్లు,కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అన్నీ మరిచిపోయిందని కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ పార్టీ తెచ్చిన కరువు అంటూ ప్రజలే విసిగిపోయారని అన్నారు,ఆరు గ్యారెంటీలు పది హామీలు అమలు మరచిపోయిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలే సరైన బుద్ధి చెప్తారని,అది కూడా ఎన్నో రోజులు లేదని అన్నారు,ఇంటింటి ప్రచారానికి వెళ్లిన తర్వాత ప్రజలే చెప్తున్నారని తమకు ప్రభుత్వం వచ్చి ఎన్ని రోజులైనా ఏటువంటి లబ్ది పొందలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో పాలకవీడు పి ఏ సి యస్ చెర్మన్ సత్యనారాయణ రెడ్డి, మండల పార్టీ అధికార ప్రతి నిది పసుపులేటి సైదులు, మండలపార్టీ ఉపాధ్యక్షులు తాటికొండ వెంకటరెడ్డి, మంద నాగయ్య, మండల యస్ టి సెల్ అధ్యక్షులు రామారావు గ్రామ శాఖ అధ్యక్షులు కాట వెంకటేశ్వరరెడ్డి, మాజీ సర్పంచ్ నంబూరి కృష్ణ రెడ్డి, కాట కోటిరెడ్డి, సుందర్ రావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాలుగోన్నారు



## చేతబడి చేస్తుందనే నేపంతో వృద్ధురాలి హత్య



నడిగూడెం, మే 6 ,ప్రజా జ్యోతి: చేతబడి చేస్తుందని నేపంతో వృద్ధురాలిని హత్య చేసిన సంఘటన జరిగిందని ఎస్సై జి అజయ్ కుమార్ తెలిపారు. అనంతగిరి మండలం త్రిపురవరం గ్రామానికి చెందిన

కొమ్ము అలివేలమ్మ భర్త నరసయ్య వయసు 70 సంవత్సరాలను మంత్రాలు చేస్తుందనే అనుమానంతో సోమవారం ఉదయం సుమారు 10:30 గంటల సమయంలో అదే గ్రామానికి చెందిన హుస్సేన్ అనే వ్యక్తి తన స్నేహితునితో కలసి అలివేలమ్మ మెడకు తాడు బిగించి హత్య చేశారని మృతురాలి మనవడు సాయి కృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నివాస గృహాల పైన లేవన్ కెవి విద్యుత్ తీగలు

### పొంచి ఉన్న ప్రమాదం భయాందోళనలో ప్రజలు



పెన్ పహాడ్ ప్రతినిధి మే 6(ప్రజా జ్యోతి):మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామంలో 11కేవీ విద్యుత్ మెయిన్ లైను గ్రామంలో నివాస గృహాల మీదుగా వెళ్లినందున ఎండాకాలంలో గాలి దుమ్ములు వచ్చినప్పుడు పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉన్నది కావున ఇట్టి విషయాన్ని గమనించి వెంటనే అధికారులు తగు చర్యలు తీసుకుని గృహాల మీదుగా వెళ్లే 11కేవీ లైన్ ఊరి బయటనుంచి వేసి ముందస్తు జాగ్రత్త తీసుకుని ప్రమాదం జరగకుండా చూడాలని గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు పిన్నేని సందీప్ వర్మ విద్యుత్ శాఖ అధికారులను హెచ్చరించారు. వారి వెంట బిట్టు వీరయ్య దొంగరి సోమేశ్వరరావు దొంగరి నారాయణ ముదిగొండ నాగయ్య ముదిగొండ నరేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## భగత్ సింగ్ నగర్ 19 వార్డులో విస్తృత ప్రచారం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 06(ప్రజాజ్యోతి):నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపును కాంక్షిస్తూ మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి సూర్యాపేట పట్టణంలోని భగత్ సింగ్ నగర్ లో 19 వ వార్డులో ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత రాజకీయాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని తెలిపారు. ఇప్పటికే ప్రజలు కాంగ్రెస్ పార్టీ పరిపాలనపై విసుగు చెందారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ కౌన్సిలర్ సుంకరి అరుణ రమేష్,సల్మా,అనిత,బి ఆర్ ఎస్ జిల్లా పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## బూత్ కమిటీ సభ్యులు కలిసికట్టుగా పని చేయాలి

**గిర్కటి నిరంజన్ గౌడ్**

చౌటుప్పల్ మే 6( ప్రజా జ్యోతి) బూత్ కమిటీ సభ్యులు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని బిఆరెస్ చౌటుప్పల్ మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ పిలుపునిచ్చారు .సోమవారం దేవలమ్మ నాగారం లో నిర్వహించిన బూత్ కమిటీ సమావేశానికి మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి ఆల్మసి పేట కిష్టయ్య, ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, మాజీ జడ్పీటీసీ బుచ్చి రెడ్డి, సూర్వి మల్లేష్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిరంజన్ గౌడ్ మాట్లాడుతూ క్యామా మల్లేష్ గెలుపు కోసం బూత్ కమిటీ సభ్యులు కష్టపడి పని చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి,తాజా మాజీ సర్పంచ్ కళ్ళెం శ్రీనివాస్ రెడ్డి, తూర్పునూరి బాలరాజు గౌడ్, కొండ విజయకుమార్, ఏచూరి నరసింహ, మల్కాపురం లింగస్వామి, పాక రాము,బొమ్మ రాములు, పాక లక్ష్మణ్, సుక్క యాదగిరి, జెనగల నరసింహ, వడ్డేపల్లి శ్రీను, సైదులు, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉర్సు ఉత్సవాలను జయప్రదం చేయండి

**ముతవల్లి మస్తాన్ యాఖుబ్**



భువనగిరి,రూరల్ మే 6 (ప్రజాజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని మహబూబ్ పేట్ లో హ(జ్రత్ సయ్యద్ అక్రముల్లా షా ఖాద్రీ అలియాస్ హ(జ్రత్ సయ్యద్ ఉజాలే షా ఖాద్రీ వార్షిక ఉర్స్ షరీఫ్ మే 7 మంగళా వారం నాడు జరగనుందని దర్గా ముతవల్లి మౌలానా హాఫీజ్ మస్తాన్ అలీ యాకుబీ నిజామీ తెలియజేశారు.ఉదయం 5 గంటలకు గుసల్ బర్గా షరీఫ్, ఫాజర్ నమాజు అనంతరం ఖురాన్ పఠిస్తారు. అదే విధంగా అసర్ నమాజు అనంతరం ఖాసిదా బర్దా షరీఫ్ అబ్దుల్ లతీఫ్ నిజామి పఠిస్తారు. సాయంత్రం మఘ్రిబ్ నమాజ్ తర్వాత సభా కార్యక్రమం ఉంటుంది ఈ సభా కార్యక్రమంలో మౌలానా హామీద్ అహ్మద్ ఖురేషీ ప్రసంగిస్తారు. సభ కార్యక్రమం తరువాత. గంధం నిర్వహిస్తారు. గంధం అనంతరం జేకే షాహీన్ ఖవ్వాలీ కలాంను ప్రదర్శిస్తారు. ఈ ఉర్స్ ఉత్సవాలలో కులమతాలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పెయింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా గోరుగంటి శివకుమార్



భూదాన్ పోచంపల్లి, మే 06 (ప్రజాజ్యోతి): మండల పెయింటర్స్ అసోసియేషన్ నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా గోరుగంటి పెద్ద శివకుమార్,ఉపాధ్యక్షులు పేడి కంటి విజయ్ కుమార్ ,కోశాధికారి గంగదారి జంగయ్య,ప్రధాన కార్యదర్శి గోరుగంటి శివ,సహాయ కార్యదర్శి గంజి రామ్,కార్యదర్శి గంగిరెడ్డి వెంకటరెడ్డి,సభ్యులుగా శ్రీనివాస,ప్రవీణు,లింగస్వామి, గోరుగంటి రాము,కొయ్యడ సత్తి,గోరుగంటి జానీ,ఉపేందర్ ,హరీషు,బుచ్చన్న,అనీలు,శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎంపీ ఎన్నికలలో కాంగ్రెస్‌కు పట్టం కట్టాలి

**ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి**

**కౌన్సిలర్ దారెడ్డి మంజుల వేణుగోపాల్ రెడ్డి**



భూదాన్ పోచంపల్లి, మే 06 (ప్రజా జ్యోతి): రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ కు పట్టం కట్టాలని కౌన్సిలర్ దారెడ్డి మంజుల వేణుగోపాల్ రెడ్డి కోరారు. భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీలోని ముక్తపూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు భువనగిరి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ ఇంటిటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త నాయకుడు ఎంపీ అభ్యర్థి చామల గెలుపునకు కృషి చేయాలని భారీ మెజార్టీ వచ్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్యారెంటీ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళతం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు నార్లకంటి రామిరెడ్డి చెన్నకేషవ దేవస్థానం చైర్మన్ సన్న నర్సింహా యాదవ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండమడుగు బిమయ్య గుండ్ల రాజు మునుకుంట్ల బాలరత్నం పోషయ్య కారింగ్ శ్రీనివాస్ గుండ్ల కుమార్ గోలనుకొండ భిక్షపతి గోదాస్ యాదయ్య దారెడ్డి భాస్కర్ రెడ్డి ఓంకార్ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## నల్గొండ ఎంపీగా కంచర్ల కృష్ణారెడ్డినీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలి-మండల అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య




మఠంపల్లి మే 06 ప్రజా జ్యోతి: నల్గొండ పార్లమెంటు అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డినీ అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని మండల అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య అన్నారు. ముందుగా మఠంపల్లి మండల కేంద్రంలోనీ తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ప్రధాన రహదారి లో అన్న గడప గడపకు వెళ్లి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ప్రసార కార్యక్రమంలో జడ్పిటిసి బానోతు జగన్ నాయక్ , మండల పార్టీ అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వెతిరేక విధానాలే బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు దోహాద పడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండలపార్టీ ప్రధాన కార్యదర్శి భూక్యా అశోక్ నాయక్, ఉపాదక్షులు వెంకట్ రెడ్డి ,ఎంపిటిసి సైదమ్మ ,మఠంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పిండిప్రోలు రాంచంద్రయ్య కోటానాయక్ దాసరి వెంకటరమణ పోత బత్తిన శ్రీనివాస్ కొమ్ము సైదులు ఆ రాల నాగరాజు కస్తాల నాగరాజ్ ఆరాల వీరస్వామి మండలంలోని వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు అనుబంధ సంఘాల నాయకులు పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పోస్టల్ బ్యాలెట్ ఓటును సద్వినియోగం చేసుకోవాలి

**అదనపు కలెక్టర్ సి.హెచ్.ప్రియాంక**



సూర్యాపేట కలెక్టరేట్,మే 06(ప్రజాజ్యోతి):జిల్లాలో లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో విధులు కేటాయించిన సిబ్బంది ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ లో తమ పోస్టల్ బ్యాలెట్ ఓటు ను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక అన్నారు.సోమవారం స్థానిక ఎస్.వి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రాలను ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సూర్యాపేట నియోజక పరిధి లో ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బంది తమ ఓటు హక్కును సద్వినియోగం కై 6 కేంద్రాలు ఏర్పాటు చేశామని,ఈ నెల 3 నుండి 8 వరకు ఈ కేంద్రాల నిర్వహణ ఉంటుందని తెలిపారు.ఎన్నికల సిబ్బంది ఇప్పటివరకు 1435 మంది తమ పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి,ఎం పి ఓ గోపి,ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈ వి ఎం కమిషనింగ్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా చేయాలి

**ఈ వి ఎం కమిషనింగ్ ప్రక్రియ పరిశీలన.**

**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ యస్.వెంకట్రావు.**



సూర్యాపేట కలెక్టరేట్,మే 06(ప్రజాజ్యోతి):లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఈవిఎమ్స్ కమిషనింగ్(బ్యాలెట్ పేపర్ అనుసంధానం) ప్రక్రియ అప్రమత్తంగా పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు అధికారులను ఆదేశించారు.సోమవారం సూర్యాపేట ఏఎంసీ మార్కెట్ యార్డ్‌లో సూర్యాపేట నియోజకవర్గానికి సంబంధించి ఈవిఎమ్స్ కమిషినింగ్, మాక్ పోల్ విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని నియోజక వర్గాల పరిధిలో ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఈవిఎమ్స్ కమిషినింగ్ ప్రక్రియ అలాగే మాక్ పోల్ అప్రమత్తంగా చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ వేణు మాధవ్, తహశీల్దార్లు శ్యామ్ సుందర్ రెడ్డి,కృష్ణయ్య,మహేందర్ రెడ్డి,ఎస్ ఎల్ ఎం టి పి.వెంకటేశ్వర్లు,ఎన్నికల సిబ్బంది,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

